క్లుప్తంగా

వినాయక ఆలయంలో హుండీ చోరీ

యద్దనపూడి: మండల కేంద్రం యద్దనపూడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చిలుకూరి వారిపాలెం గ్రామంలోని వినాయకుడి ఆలయంలో దొంగలు పడ్డారు. భక్తులు సమర్పించిన కానుకల హుండీని దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన శనివారం ఉదయం వెలుగు చూసింది. పోలీసుల వివరాల మేరకు.. గ్రామంలో చెరువుకట్టపై ఉన్న వినాయకుడి ఆలయ గ్రిల్స్‌కు ఉన్న తాళాన్ని పగులగొట్టి ఆలయ ఆవరణలో ఉన్న హుండీని అపహరించుకువెళ్లారు. ఆలయం ఎదురుగా ఉన్న ఓ ఇంటి సీసీ కెమెరాలో తెల్లవారుజామున 2.30 ప్రాంతంలో ఆటో ఆలయం పక్కగా వెళ్లటం రికార్డయిది. ఈ ఆటోలోనే దుండగులు వచ్చి హుండీని ఎత్తుకువెళ్లి ఉంటారని స్థానికులు భావిస్తున్నారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనూక్ తెలిపారు.

అక్రమాలపై విచారణ జరిపించాలని వినతి

కారంచేడు: మండల కేంద్రమైన కారంచేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్థిక, పరిపాలనా వ్యవహారంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని కారంచేడు–7వ వార్డు సభ్యురాలు పీ ఆదిలక్ష్మి బాపట్ల డీపీవోకు ఫిర్యాదు చేశారు. ఆమె చేసిన ఫిర్యాదులో మార్చి 14వ తేదీన గ్రామ సాధారణ సమావేశం ఏర్పాటు చేసి కోరం లేక నిలిచిపోయింది. 2019 నుంచి డిమాండ్ రిజిస్టర్, డిమాండ్‌ను బట్టి వసూలు అయిన ఇంటి పన్నులు, నీటి పన్నులు, వేలం పాటలు, ఇతర రసీదుల వివరాలపై సమగ్ర విచారణ వంటి అనేక విషయాలపై పూర్తి విచారణ జరిపించాలని ఆమె డీపీఓతో పాటు, చీరాల డీఎల్‌పీఓ, స్థానిక ఎంపీడీవో, విస్తరణాధికారి, కారంచేడు వారికి ఫిర్యాదులు అందించారు.

గడ్డివామి దగ్ధం



దగ్ధమవుతున్న గడ్డివాము

కారంచేడు: వేసవి ఎండల తీవ్రతకు మంటలు చెలరేగడంతో గడ్డివామి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యింది. బాధితుడి వివరాల మేరకు.. మండలంలోని కుంకలమర్రు చాకలిపాలెం సమీపంలో నివాసముండే కొత్తరెడ్డి మాణిక్యానికి చెందిన 20 ఎకరాల నుంచి సేకరించిన గడ్డివామిలో శనివారం ఉదయం పొగతో పాటు, నిప్పురవ్వలు ఎగిసిపడటాన్ని స్థానికులు గమనించారు. వెంటనే సమీపంలోని గ్రామస్తులు బిందెలు, బకెట్లతో నీరు తెచ్చి ఆర్పేందుకు ప్రయత్నించారు. వెంటనే చీరాల ఫైర్ ఆఫీస్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. గడ్డివామిలో మంటలు ఎలా వ్యాపించాయో అర్థం కావడం లేదని, ఆకతాయిల పనై ఉంటుందని గ్రామస్తులు చెప్తున్నారు. గడ్డి విలువ సుమారు రూ.1లక్షకు పైగా ఉంటుందని బాధితుడు వాపోయాడు. మహిళా పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

లెప్రసీ రోగులు శుభ్రత పాటించాలి



మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ ప్రభాకర్‌రావు

వేటపాలెం: లెప్రసీ రోగులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారి ప్రభాకర్‌రావు సూచించారు. రామన్నపేట శివారులోని సెయింట్ ఆంతోని లెప్రసీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. 40 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం కాలనీ వాసులకు అన్నదాన నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రెగోరీ, ఫాదర్ టీ కరుణాకర్, మార్పు నరేష్, డీపీఎంపీ వెంకటేశ్వరావు, సీహెచ్‌వో గురవమ్మ, బండ్ల బాబు పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం జగనన్నతోనే సాధ్యం

● ఏపీ శాప్‌నెట్ ఛైర్మన్ బాచిన కృష్ణచైతన్య



వృద్ధురాలితో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

జే.పంగులూరు: అమ్మా.. ఈ పథకాలు ఎవరిచ్చారు.. ఇంకెవరూ సార్ మా జగనన్నే అంటూ ఒకరు. మళ్లీ ఓటెవరికి వేస్తారంటే ..మా ఓటు జగనన్నకే అంటూ మరొకరు ఇలా ప్రతి గడపలో సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం మండల పరిధిలోని ముప్పవరం గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణచైతన్య ఇంటింటికి తిరిగి పేద ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెద్దమ్మ నీకు ఎంత లబ్ధి చేకూరింది.. ఎవరు ఇచ్చారు అంటే, మా జగన్ బాబు అని సంతోషంగా చెప్పడం చూస్తే పేద ప్రజల గుండెల్లో సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ఉన్న ఆదరణ తెలుస్తోందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ సంక్షేమ రాజ్యాన్ని స్థాపించిన సీఎం జగన్ మళ్లీ అధికారంలోకి రావటం ఖాయమని స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలు కృష్ణచైతన్య దృష్టికి తీసుకుపోగా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు యర్రం శ్రీనివాసరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాయిణీ వెంకట సుబ్బారావు, జిల్లా వైఎస్సార్ సేవాదల్ అధ్యక్షుడు పులికం కోటిరెడ్డి, గ్రామ సర్పంచ్ రౌతు సాంబశివరావు, ఎంపీటీసీ పూసల గంగాధర్, రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షుడు తోట రామాంజినేయులు, కామేపల్లి ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అతివేగం ప్రమాదాలకు మూలం



అద్దంకి: బ్లాక్ స్పాట్‌లో డ్రమ్ములు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది



ప్రయాణికులకు, వాహనదారులకు సూచనలిస్తున్న ఎస్సై సురేష్

అద్దంకి: అతివేగం ప్రమాదాలకు మూలమని సంతమాగులూరు సీఐ ప్రభాకర్ అన్నారు. నో యాక్సిడెంట్ డే సందర్భంగా శనివారం మండలంలోని సంతమాగులూరు, కొమ్మాలపాడు, ఏల్చూరు, రామిరెడ్డిపాలెం, పుట్టావారిపాలెం జంక్షన్, కామేపల్లి గ్రామాల్లో ఎస్సైతో కలిసి వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగే స్థలాల్లో డ్రమ్ములు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బైకు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ పెట్టుకోవాలన్నారు. సరైన పత్రాలు లేకుండా వాహనం నడిపితే వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రిపుల్ రైడింగ్ అతి ప్రమాదకరమన్నారు. కార్యక్రమంలో ఎస్సై శివకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

వాహన చట్టం ఉల్లంఘిస్తే చర్యలు..

చినగంజాం: మోటారు వాహన చట్టం ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని చినగంజాం ఎస్సై కే సురేష్ అన్నారు. శనివారం నో యాక్సిడెంట్ డేని పురస్కరించుకొని చినగంజాం జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్ వద్ద ఆయన వాహన దారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహన దారులకు మోటరు వాహనం చట్ట గురించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. మోటారు వాహన చట్టం అతిక్రమించిన 35 మందిపై ఆయన కేసులు నమోదు చేసి వారివద్ద నుంచి రూ.6200 జరిమానా వసూలు చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణే మున్సిపాలిటీల ధ్యేయం

చీరాల: పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మున్సిపాలిటీ పనిచేస్తోందని మున్సిపల్ చైర్ పర్సన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. 'మేరీ లైఫ్–మేరా స్వచ్ షెహర్' కార్యక్రమంలో భాగంగా రెడ్యూస్, రీ సైకిల్, రీ యూజ్ కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక పాపరాజుతోట 1, బెస్తపాలెం సచివాలయాల వద్ద మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమీషనర్ కే రామచంద్రారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ సెంటర్లను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, మే 20 నుంచి జూన్ 5వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయన్నారు. ఇళ్లల్లోని నిరుపయోగంగా ఉన్న దుస్తులు, బూట్లు, చెప్పులు, పరుపులు, పుస్తకాలు, బ్యాగులు, ఎలక్ట్రానిక్ పరికరాలు ఈ సెంటర్లలో అందించాలని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న వస్తువులను ఇవ్వాల్సిన వారు తమ ఏరియాలోని వార్డు శానిటేషన్, ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీ వరికి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు. వార్డు కౌన్సిలర్‌లు చీమకుర్తి బాలకృష్ణ, మామిడాల రాములు, అసిస్టెంట్ ఇంజినీర్ ఎన్విరాన్‌మెంట్ డీ గీతశ్రీ, శానిటర్ ఇన్‌స్పెక్టర్ ఎం ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



చీరాలలో ట్రిపుల్ ఆర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ అధికారులు



అద్దంకిలో ర్యాలీ నిర్వహిస్తున్న పురపాలక సిబ్బంది

తోటివారికి సాయం చేయండి..

అద్దంకి: మనకు పనికిరాని వస్తువులతోనూ ఇతరులకు సాయం అందించవచ్చని మున్సిపల్ కమిషనర్ టీ రవికుమార్ అన్నారు. పట్టణంలో శానిటేషన్ సిబ్బంది శనివారం ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 'మేరా లైఫ్–మేరా స్వచ్ షెహర్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణ పరిధిలోని 6వ వార్డులోని ట్యాంక్ రోడ్డు, రామ్‌నగర్ వద్ద, 16వ వార్డులోని భవానీ సెంటరు, రీడింగ్ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీసైకిల్, రీ యూజ్) సెంటర్‌ను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్‌తోపాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటేషన్ సిబ్బంది, ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

25న వలంటీర్లకు సత్కారాలు

కారంచేడు: ఉత్తమ ప్రతిభ కనబరిచిన వలంటీర్లను ఘనంగా సత్కరించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ నెల 25వ తేదీన స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో సత్కరిస్తామని ఎంపీడీఓ డీ విజయలక్ష్మి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఎంపీపీ సీరుకట్టు వాసుబాబు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో కారంచేడు–1,2,3, స్వర్ణ–1,2, కుంకలమర్రు–1,2 గ్రామ సచివాలయాలకు చెందిన వలంటీర్లకు సత్కారాలు జరుగుతాయన్నారు. మధ్యాహ్నం దగ్గుబాడు, ఆదిపూడి, తిమిడెదపాడు, కొడవలివారిపాలెం, జరుబులవారిపాలెం గ్రామ సచివాలయాల పరిధిలో సత్కారాలు జరుగుతాయన్నారు. కార్యక్రమానికి జెడ్పీటీసీ సభ్యురాలితో పాటు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని ఆమె కోరారు.

401 మంది వలంటీర్లకు అవార్డులు..

చీరాల టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా వలంటీర్లకు అందిస్తున్న సేవా అవార్డులు చీరాల మండలంలో 401 మంది అందుకోనున్నారు. పదిహేను గ్రామ పంచాయతీల్లో 445 మంది వలంటీర్లు పనిచేస్తుండగా 401 మందికి అవార్డులకు ఎంపికయ్యారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో నేతాజీ వివరాలను వెల్లడించారు. నగదు, మెమొంటో, ప్రశంస పత్రాలను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి చేతుల మీదుగా వలంటీర్లకు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎంపీడీవో తెలిపారు.

టంగుటూరి ప్రకాశం సేవలు చిరస్మరణీయం



చీరాల: ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ శ్రీనివాసరావు



మార్టూరులో ప్రకాశం పంతులుకు నివాళులర్పిస్తున్న రోటరీ సభ్యులు

● ఘనంగా టంగుటూరి వర్ధంతి

చీరాల: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు దేశానికి చేసిన సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతిని పురస్కరించుకొని పేరాల కూరగాయల మార్కెట్ వద్ద గల టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, టీపీవో పీ రామకృష్ణలు పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలు గుర్తుచేశారు. కారక్రమంలో డీఈఈ పీ ఏసయ్య, తోకల అనిల్ కుమార్,వార్డు కౌన్సిలర్‌లు, పురపాలక సంఘ సిబ్బంది, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మార్టూరు: ప్రకాశం పంతులు వర్ధంతిని మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వృద్ధులు, అనాథలకు అన్నదానం నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు కొర్రపాటి ఖాజావలి, శ్రీనివాసరావు, కృష్ణారావు, సాంబశివరావు, బసవ రాములు, స్థానికులు పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని



అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయణం జ్యేష్ఠ మాసం, రోహిణి నక్షత్రం విదియ తిథి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర శనివారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి



ఉద్యోగులతో సమావేశమైన ఏపీడీ రాజేష్

బల్లికురవ: జగనన్న కాలనీల్లో లబ్ధిదారులకు మంజూరైన గృహాలను తక్షణమే చేపట్టి పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో సీహెచ్ కృష్ణ కోరారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా పెద అంబడిపూడి, చిన అంబడిపూడి గ్రామాల్లోని లబ్ధిదారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 50 గృహాలు మంజూరవ్వగా 26 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని మిగిలిన వారు కూడా పూర్తిచేసుకుంటే బిల్లులు చెల్లింపు చేస్తారని చెప్పారు. సమావేశంలో హౌసింగ్ ఏఈ దుర్గా రమేష్, ఏపీఎం బీ. సురేంద్రబాబు, సెక్రటరీ గంగాధర్ పాల్గొని మాట్లాడారు.

➤ ప్రభుత్వం అర్హులకు జగనన్న కాలనీలు, సొంత స్థలాలకు మంజూరు చేసిన పక్కా గృహాలను పూర్తిచేయించాలని డ్వామా ఏపీడీ ఎస్ రాజేష్ కోరారు. స్థానిక పరిషత్ కార్యాలయంలో 20 సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో గ్రామాల వారీగా ఇంటి నిర్మాణాలపై పీడీ సమీక్షించారు. లేఅవుట్‌లు, సొంత స్థలాలకు 676 ఇల్లు మంజూరవ్వగా 288 మాత్రమే పూర్తయినట్లు, 108 ఇళ్ల నిర్మాణాలు చేపట్టినట్లు ఏపీడీ వివరించారు. సమీక్షలో ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, ఏఈ దుర్గా రమేష్ పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికీ ఐరన్ మాత్రలు



మాత్రలు మింగిస్తున్న సిబ్బంది

మేదరమెట్ల: ప్రతి చిన్నారికి ఐరన్ మాత్రలు మింగించాలని హెల్త్ సూపర్‌వైజర్ ఏ మహాలక్ష్మి అన్నారు. మండలంలోని ప్రాసంగులపాడు ఏడబ్ల్యూసీ సెంటర్‌లో నిర్వహిస్తున్న జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆమె శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల్లో ఎక్కువగా ఐరన్ లోపం కలుగుతుందని, దాని నివారణ కోసం ఫోలిక్ ద్రావణాన్ని రెండు సార్లు తాగించాలని చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



చీరాలలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సీఐ మల్లికార్జునరావు



సంతరావూరు వద్ద చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సభ్యులు

చీరాల అర్బన్/వేటపాలెం: వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమని పట్టణ సీఐ మల్లికార్జునరావు అన్నారు. వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర మానవత చలివేంద్రాన్ని ప్రారంభించి పాదచారులకు, ప్రజలకు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు ఏ నాగవీరభద్రాచారి మాట్లాడుతూ దాదాపు 40 రోజులు చలివేంద్రాన్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ బీ హేమంత్ కుమార్, కన్వీనర్ బత్తుల బ్రహ్మారెడ్డి, గౌరవ సలహాదారు కట్టా రాజ్, వినయ్‌కుమార్,ఎస్ యలమందారెడ్డి పాల్గొన్నారు.

➤ వేసవిలో ప్రయాణికులు చలివేంద్రాన్ని సద్వినియోగించుకోవాలని పట్టభద్రుల సంఘం అధ్యక్షుడు ప్రత్తి వెంకసుబ్బారావు సూచించారు. స్థానిక సంతరావూరు రోడ్డు జంక్షన్ వద్ద బస్‌షెల్టర్‌లో ఆసంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి సుం కర వెంకట లక్ష్మీప్రసాద్, కోశాధికారి సజ్జా శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షుడు బుర్ర సాంబశివరావు, శేఖర్, రావి మస్తాన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్‌కు చట్టభద్రత చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బల్లికురవ: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టభద్రతకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు మంగళవారం సాయంత్రం ఒంగోలులో జరిగే సమావేశానికి రావాలని బాపట్ల జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ కన్వీనర్ బీ. లక్ష్మీ నరసయ్య మాదిగ పిలుపునిచ్చారు. శనివారం సమావేశానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో పల్లెనాని, కందుకూరు పేతురు, బీ సలోమా తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి



నిర్వాహకులతో మాట్లాడుతున్న ఎస్సై సురేష్

చినగంజాం: దేవాలయాలు, చర్చిలు, మసీదుల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కొమరిశెట్టి సురేష్ సూచించారు. శనివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో గ్రామ పెద్దలు, ప్రార్థనా మందిరాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రార్థన మందిరాల్లో విలువైన వస్తువుల పట్ల జాగ్రత్త వహించాలని, దేవాలయాలు, మసీదులు, చర్చిలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అలారం ఏర్పాటు చేసుకోవాలని, సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మందిరాల నిర్వాహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అన్ని పంటలకు నానో డీఏపీ



నానో డీఏపీని ఆవిష్కరిస్తున్న శ్రీధర్‌రెడ్డి

అద్దంకి రూరల్: నానో డీఏపీ అన్ని పంటలపై ఉపయోగించవచ్చని ఐఎఫ్ఎఫ్‌సీవో స్టేట్ మేనేజర్ టీ. శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెల్లచెరువులో నానో డీఏపీని మండలంలోని వెల్లలచెరువు పీఏసీఎస్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సేల్స్ ఆఫీసర్, డేనియేలు, చింతా రామారావు సీఈవో రామాంజనేయులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

అద్దంకి రూరల్: పుస్తక పఠనంతో విజ్ఞానం పొందవచ్చని అద్దంకి శాఖ గ్రంథాలయ లైబ్రేరియన్ చుండూరు సుగుణరావు అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా 13వ రోజు శనివారం 34 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులచే కథలు, చరిత్ర, నాయకుల చరిత్రలను చదివించారు. ఉపాధ్యాయుడు వీర్రాజు విద్యార్థులకు గణితం, ఇంగ్లిషు బోధించారు.